470) లలిత/ద్విజావంతి

ప॥ కలిగె నిదె నాకు కైవల్యము । తొలుత నెవ్వరికి దొరకనిది ॥

చ॥ జయ పురుషోత్తమ జయ పీతాంబర । జయ జయ కరుణాజలనిధి ।
దయ యెఱుంగ నే ధర్మము నెఱగ నా- । క్రియ యిది నీదివ్యకీర్తనమే ॥

చ॥ శరణము గోవింద శరణము కేశవ । శరణు శరణు శ్రీజనార్దన ।
పరమ మెఱంగను భక్తి యెఱంగను । నిరతము నాగతి నీధ్యానమే ॥

చ॥ నమో నారాయణ నమో లక్ష్మీపతి । నమో పుండరీకనయనా ।
అమిత శ్రీవేంకటాధిప యిదె నా । క్రమమెల్లను నీకయింకర్యమే ॥